# హోషేయ 14వ అధ్యాయము

1 ఇశ్రాయేలూ, నీ పాపముచేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము. 2
మాటలు సిద్ధపరచుకొని 2 యెహోవా యొద్దకు తిరుగుడి; మీరు ఆయనతో చెప్పవలసి నదేమనగా– మా
పాపములన్నిటిని పరిహరింపుము; ఎడ్లకు బదులుగా నీకు మా పెదవుల నర్పించుచునానము; నీవంగీకరింపదగినవి
అవే మాకున్నవి. 3 అష్షూరీయులచేత రక్షణ నొందగోరము, మేమికను గుఱ్ఱములను ఎక్కము– మీరే మాకు
దేవుడని మేమికమీదట మా చేతిపనితో చెప్పము; తండ్రిలేనివారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే గదా. 4
వారు విశ్వాసఘాతకులు కాకుండ నేను వారిని గుణపరచుదును. వారిమీదనున్న నా కోపము చల్లారెను, మనస్ఫూర్తిగా
వారిని స్నేహింతును. 5 చెట్టునకు మంచు ఉన్నట్లు నేనతనికుందును, తామరపుష్పము పెరుగునట్లు అతడు
అభివృద్ధి నొందును, లెబానోను పర్వతము దాని వేళ్లు తన్నునట్లు వారు తమ వేళ్లు తన్నుదురు. 6 అతని కొమ్మలు
విశాలముగా పెరుగును, ఒలీవచెట్టునకు కలిగినంత సౌందర్యము అతనికి కలుగును, లెబానోనుకున్నంత సువాసన
అతనికుండును. 7 అతని నీడ యందు నివసించువారు మరలివత్తురు. ధాన్యమువలె వారు తిరిగి మొలుతురు
ద్రాక్షచెట్టువలె వారు వికసింతురు. లెబానోను ద్రాక్షరసము వాసనవలె వారు పరిమళింతురు. 8 ఎఫ్రాయిమూ–
బొమ్మలతో నాకిక నిమిత్తమేమి? నేనే ఆలకించుచున్నాను, నేనే ఎఫ్రాయిమును గూర్చి విచారణ చేయుచున్నాను,
నేను చిగురుపెట్టు సరళవృక్షమువంటివాడను, నా వలననే నీకు ఫలము కలుగును. 9 జ్ఞానులు ఈ సంగతులు
వివేచింతురు, బుద్ధిమంతులు వాటిని గ్రహింతురు; ఏలయనగా యెహోవా మార్గములు చక్కనివి, నీతిమంతులు
దాని ననుసరించి నడచుకొందురు గాని తిరుగుబాటు చేయువారి దారికి అది అడ్డము గనుక వారు తొట్రిల్లుదురు.

# Hosea 14

*An exhortation to repentance.*

1 O israel, return unto the LORD thy God; for thou hast fallen by thine iniquity. 2 Take with you
words, and turn to the LORD: say unto him, Take away all iniquity, and receive us graciously: so will
we render the calves of our lips. 3 Asshur shall not save us; we will not ride upon horses: neither will
we say any more to the work of our hands, Ye are our gods: for in thee the fatherless findeth mercy.

*Blessings promised, showing the rich comforts of the gospel.*

4 I will heal their backsliding, I will love them freely: for mine anger is turned away from him. 5 I will
be as the dew unto Israel: he shall grow as the lily, and cast forth his roots as Lebanon. 6 His branches
shall spread, and his beauty shall be as the olive tree, and his smell as Lebanon. 7 They that dwell
under his shadow shall return; they shall revive as the corn, and grow as the vine: the scent thereof
shall be as the wine of Lebanon. 8 Ephraim shall say, What have I to do any more with idols? I have
heard him, and observed him: I am like a green fir tree. From me is thy fruit found. 9 Who is wise, and
he shall understand these things? prudent, and he shall know them? for the ways of the LORD are
right, and the just shall walk in them: but the transgressors shall fall therein.